www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 23 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 16,గురువారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 23 | Rangareddy | Editor : Yela Purushotham | 16,Thursday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50% సబ్‌కోటా డిమాండ్
## రెండో రోజు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగింపు




ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్‌కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ,"జాతీయ మహిళా జేఏసీ నేత మట్ట జయంతి గౌడ్" బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సాక్షిగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాధికారత నిజంగా సాధ్యమవ్వాలంటే బీసీ మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న "రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్" మాట్లాడుతూ... మహిళా బిల్లులో బీసీలకు న్యాయం జరగాలంటే ప్రత్యేక సబ్‌కోటా తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ మహిళల హక్కులను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. "టీజేఎస్ రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పుష్ప నీలగౌడ్" మాట్లాడుతూ... బీసీ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న నేపథ్యంలో వారికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడం సమాజ సమతుల్యతకు అవసరమని తెలిపారు. పద్మశాలి రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్ పోశం మాట్లాడుతూ, బీసీ మహిళల ప్రాతినిధ్యం పెంచకుండా మహిళా బిల్లుకు పూర్తి ప్రయోజనం ఉండదని అన్నారు. బీసీ నాయకులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ డొంగ్లి శ్రీనివాస్, జన సమితి బిసి స్టేట్ కన్వీనర్ జస్వంత్, రజిత పటేల్, ధనలక్ష్మి, గౌడ సంఘం నాయకురాలు శ్రీలత గౌడ్ ఈ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ దీక్షకు వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు.ధ

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలి

### జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్




రాయికల్ ఏప్రిల్ 15(నగర నిజం) తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల రూరల్ సీఐ సుదాకర్ ు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. 'అతి వేగం ప్రమాదకరం' అని గుర్తిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు.మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతూ.. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు సామాజిక స్పృహ కల్పించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు, గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి -వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, గ్రామ వార్డు మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం: కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ లక్ష్యం: ఐజీ చంద్రశేఖర్ రెడ్డి**
**కలకల్‌లో 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహణ**
**డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన -- కంటి పరీక్షలు నిర్వహణ**
**హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి: అధికారుల సూచనలు**




మెదక్ బ్యూరో : నగర నిజం , ఏప్రిల్ 15 రహదారి నియమాలు పాటిస్తూ బాధ్యతతో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మనోహరాబాద్ మండలం కలకల్ గ్రామంలో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుత ప్రవర్తన అలవాటు చేసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలను వాహనాలపై తీసుకెళ్లేటప్పుడు వారికి కూడా హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం అవసరమని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర చర్యలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ఇతరుల అజాగ్రత్తలను కూడా గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తలతోనే వాటిని తగ్గించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేపట్టారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయాచంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం


## పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రాయితీ




మెదక్ బ్యూరో : నగర నిజం , ఏప్రిల్ 15 పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రాయితీలలో ధ్రువీకరణ పత్రాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.241 తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు క్యాస్ట్ ఇన్కమ్ బర్త్ సర్టిఫికెట్స్ అందజేతతూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో తూప్రాన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్, బర్త్ సర్టిఫికెట్లను తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డిసంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి పదవ తరగతి చదువుతున్న 241 విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి ధీటుగా నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తుందని దానికి అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈరోజు మీరు పొందిన సర్టిఫికెట్లు ఫీజు రాయితీలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను విరిగా పాఠశాలకు పంపించి చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ ,ఎం.ఈ.ఓ సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ భూములు గ్రామస్తులకే చెందాలి

### కమిటీ సభ్యులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



మహేశ్వరం ఎప్రిల్ 15, (నగరనిజం) :ఆలయ కమిటీకి చెందిన భూములను గ్రామస్తులకే సాగు చేసుకోవడానికి ఇవ్వాలని పులిమామిడి గ్రామస్తులు డిమాండ్ చేశారు. పులిమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను ఇతర వ్యక్తులకు 36 ఎకరాల 26 గుంటల భూమిని లీజుకు ఇవ్వడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులను అడిగారు. బుధవారం గ్రామ ఉపసర్పంచ్ పాపగల రాములు ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి ఆలయ కమిటీ సభ్యులు మొకిరాల రాజశేఖర్ శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు ఒప్పుకొని గ్రామస్తులకే ఇస్తామని ఒప్పుకున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల అశోక్, బుక్క పాండురంగ రెడ్డి, దామోదర్ గౌడ్, మహేందర్ రెడ్డి, పాపగల రవీందర్, మన్నే రాజు, గంగవరం చంద్రశేఖర్, తిమ్మగల శేఖర్, పాపగల యాదయ్య, చింతకింది రమేష్, బండ నగేష్, ఎంబడి వినయ్, తదితరులు పాల్గొన్నారు.


నగరనిజం

16 గురువారం,ఏప్రిల్,2026

# ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

మేడిపల్లి :ఏప్రిల్, 15(నగర నిజం )చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను ఢీకొని తండ్రి, రెండున్నరేళ్ల కొడుకు దుర్మరణంసాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబంతో బెంగుళూరులో నివసిస్తున్న హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన కాటంగూరి వేద ప్రకాష్ రెడ్డి(37), అతని కజిన్ సోదరుడు దుర్గాప్రసాద్ రెడ్డిఆదివారం హన్మకొండలో దేవుడి పండగకు హాజరై, మంగళవారం తమ కారులో బెంగుళూరు ప్రయాణమైన వేద ప్రకాష్ రెడ్డి, అతని భార్య హిమ బిందు, రెండున్నరేళ్ల కొడుకు అర్జున్, సోదరుడు దుర్గా ప్రసాద్, అతని భార్య శ్రీజ ఘట్‌కేసర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి పెద్ద అంబర్‌పేట్ వద్ద చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను ఢీకొన్న కారుదీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయి వేద ప్రకాష్, అతని కొడుకు అర్జున్ అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన మిగతా ముగ్గురు మిగతా వారి పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు తెలిపిన పోలీసులు

# ఉద్యమకారుడి కుటుంబానికి అండగా మాజీ ఎంపీ బూర -అనూష వైద్యానికి సాయం హామీ



ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడి కుటుంబానికి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అండగా నిలిచారు. తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లి వాసి నక్క జంగయ్య గౌడ్ కుటుంబానికి ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జంగయ్య గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో బూర నర్సయ్య గౌడ్‌ను కలిసి తన కుటుంబ పరిస్థితిని వివరించారు. కాలేయ సమస్యతో బాధపడుతున్న తన కుమార్తె అనూష ఆరోగ్య పరిస్థితి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా స్పందించిన బూర నర్సయ్య గౌడ్, అనూష వైద్య చికిత్సకు పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో "లక్ష తమలపాకుల పూజ"లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శ్రీ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన విశిష్ట "లక్ష తమలపాకుల పూజ" కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్ద రాజేశ్వరి, మాజీ ధర్మకర్తలు ముద్ద కళ్యాణ్, మధు సాగర్, యాది రెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్



మొయినాబాద్, ఏప్రిల్ 15 (నగర నిజం): మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని రోజులుగా 5 వార్డు లో అండర్ డ్రైనేజ్ సమస్యలు ఉండడంతో వార్డు ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశల వారీగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టడం జరుగుతుంది అని సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి గౌడ్, శ్రీకాంత్ గజానంద్ రెడ్డి, తిరుపతి కరోబర్ జగన్నాథ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగు 33% మహిళా బిల్లు ఆమోదానికి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

"మేడ్చల్ జిల్లా బీజేపీ సెక్రటరీ శ్రీ ప్రగతి గౌడ్"





ఎల్బీనగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళల రాజకీయ సాధికారత దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే మహిళా బిల్లును ఆమోదించిన సందర్భంగా, మేడ్చల్ జిల్లా బీజేపీ నాయకులు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కేశవ మెమోరియల్ నుంచి ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీ అసెంబ్లీ వరకు ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని ప్రధాని మోదీ నిర్ణయానికి సంఘీభావం తెలిపారు. దేశవ్యాప్తంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి "మేడ్చల్ జిల్లా బీజేపీ సెక్రటరీ శ్రీ ప్రగతి గౌడ్" నాయకత్వం వహించారు. ఆమె మాట్లాడుతూ, మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ బిల్లు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. మహిళలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి తగిన స్థానం కల్పించడం బీజేపీ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా "మోదీ జీకి జై", "మహిళా శక్తికి జై" వంటి నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ఈ బైక్ ర్యాలీ ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా, మహిళా సాధికారతపై అవగాహన పెంచడంలో కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# న్యూఎరా బాలికల కళాశాల విద్యార్థికి కలెక్టర్ ఘన సన్మానం



నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 15 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్ విద్యార్థిని షగుఫ్తనాజ్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి ఫస్టియర్ విభాగంలో 440 కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ ఫస్టు ర్యాంకర్ షగుఫ్తనాజ్ మరియు హాజీరా ఉన్నీసా సహాస్ర లను గురువారం కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూ ల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మస్న సత్యం సార్ ని అభినందించారు. క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ పాల్గొన్నారు.

# 22న సిపిఐ ( ఎమ్ ఏల్ ) పార్టి 57 వ ఆవిర్బవ దినోత్సవము



హైద్రాబాద్ ఏప్రిల్ 22 (నగరనిజం న్యూస్)విప్లవ వసంత మేఘ గర్జన నాక్సల్బరి సిపిఐ ( ఎమ్ ఏల్ ) పార్టి 57 వ ఆవిర్బవ దినోత్సవము మరియు " ఈ రాన్ పై అమెరికా – ఈజ్రా యిల్ దేశాలు సాగిస్తున్న దూరక్రమణ యూద్దాని వ్యతిరికిద్దాం " సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ( యమ్ ఎల్ ) రాంచంద్రన్ పార్టీ పిలుపు నిచేజింది. సిపిఐ ( యం ఏల్ ) పార్టీ ఏర్పడి 57 యేండ్లు అయినా సందర్బంగా ఈ నెల హైదరాబాద్ లోని సుదరయ్య కేంద్రం లో జరిగే పార్టి ఆవిర్బవా ప్రోగ్రాం మరియు సదస్సును జయప్రదం చెయ్యాలని సిపిఐ ( యమ్ ఎల్ ) రాంచంద్రన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్ తెలిపారు, హైద్రాబాద్ లోని ఎల్ బి నగర్ లొ జరిగిన పార్టి ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన, మాట్లాడుతూ,భూమి,బుక్తి, పిడిత ప్రజల విముక్తి కోసం వేలాది మంది కామ్యూనిస్ట్ కార్యకర్తల బలిధనలతో ఏర్పాడదే, చారు మంజుందర్, కనుసన్యాల నాయకత్వంలో 1969, ఏప్రిల్ 22 నా, లేనిన్ జన్మదిన రోజునే పార్టి ఆవిర్బవించి, దేశంలోనే నాక్సల్బరి యుద్ధమం అనంతి కాలం లోనే, తెలంగాణ, శ్రీకాకుళం, వర్లీ, తెబగా, జెగేత్యాల జైత్రయాత్ర, తో పాటు,, విద్యార్థులు గ్రామాలకు తరాలండి అనే నినాదం తొ ఈ విప్లవా తిరుగు బాటు ను తట్టుకోలేని బస్వాములు, ఇతర దేశాలకు, పట్టణాలకు, పారిపోవాల్సి వచిదన్నారు,ప్రస్తుతం దేశంలో ని, అడివి సంపదను పిడిక డు మంది సౌ బ్యాగ్యుల కోసం దేశంలోని, ప్రజా సంక్షేమ రంగాలను వారికీ మోడీ, ప్రభుత్వం, అప్పాజెప్పడం జరిగింది, ఇది తప్పు అన్నా ప్రజల ఉద్యమాలను తీవ్రంగా అణిచి వేసి ఉద్యమ కారులపై ఉపా, తాడా, దేశాద్రోహం కేసులు పెట్టి జైల్లో నిర్భందము చేసారు అన, ప్రస్తుతం ఆదివాసీలను అడ వులను కాలి చేసుందుకే మావోయిస్టు పేర్ల పై బుటకపు ఎన్కొంటర్ లో కాల్చి చంపారు, చేరిత్రలో ప్రజా ఉద్యోమాలకు అణిచి వెత కొత్త కాదని, ఉద్యమ ప్రజా తిరుగుతూ బట్లు దోపిడీ ఉన్నంత కాలం ప్రజా పోరాటాలు ఉంటాయని అన్నారు, ఇందులో భాగంగా పార్టీ ఆవిర్భావ ప్రోగ్రాం ను, మరియు భవిషత్తు ప్రజా ఉద్యమాల నిర్మాణం కొరకు జరిగే ఈ కార్యక్రమం లొ, మేధావులు, కావులు, కళాకారులూ, అభ్యుదయ వదలు పాల్గొన్నా వాల్సిందిగా ఉపేందర్ కోరారు ఈ కార్యక్రమం లో రైతు కూలీ సంగం నాయకులు మల్లేష్, పీ వై ఎల్ నాయకులు రామాచారి,విజయ్, పార్టీ హైద్రాబాద్ బాద్యులు నరేష్, ఆంజనేయులు తదితరాలు పాల్గొన్నారు.

# పర్దిపూర్‌లో 8 ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్

**రైతులు దళాలను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్మవద్దు**

**రైతు పండించిన ప్రతి గింజని ప్రభుత్వం ఉంటుంది-దేవరకద్ర ఎమ్మెల్యే**



ఏప్రిల్ 15,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట పర్దిపూర్ గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ శివకుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి 25 కేవి చెందిన 8 ట్రాన్స్ఫారం లను మంజూరు చేయడంతో బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రం,సీసీ రోడ్లు మరియు ప్రభుత్వ పాఠశాల దగ్గర మక్తల్ వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థుల కోసం నిర్మించిన షెడ్డు ను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొంటుంది కావున దళారులను నమ్మి ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు-ఎమ్మెల్యే జియంఆర్

**రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది**

**కౌకుంట్ల,అప్పంపల్లిలో ఎమ్మెల్యే చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రలు ప్రారంభం**





ఏప్రిల్ 15,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలో మరియు అప్పంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం సన్నారకం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 రూపాయలుగా,బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,350 రూపాయలుగా మద్దతు ధరగా నిర్ణయించిందని తెలిపారు.మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాట్లు పేర్కన్నారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యం విక్రయించి మద్దతు ధర,బోనస్ పొందాలని సూచించారు.గత ప్రభుత్వం తరుగు,తాళ్లు పేరుతో ధాన్యాన్ని తీసి రైతులకు నష్టం చేయడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రోకర్ల రాష్ట్ర సమితి అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ల లోనే పండించిన ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారం రోజులలోనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు,కౌకుంట్ల సర్పంచ్ నరేష్ మరియు మండల అధికారులు,ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

**రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్**

**అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగిలి రాజశేఖర్**

**కప్పపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**





ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 ( నగరనిజం ) : అంబేద్కర్ అందరివాడని కొందరివాడు కాదని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగిలి రాజశేఖర్ అన్నారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అని అన్నారు. బుధవారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగిలి రాజశేఖర్, కార్యదర్శి జంగిలి ప్రశాంత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన యొక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు జంగిలి ఆశీర్వాదం, చాతల్ల జంగయ్య, జంగిలి భిక్షపతి, జంగిలి యాదయ్య, స్వామి, మునీర్, రమేష్, వివిధ పార్టీల నాయకులు, తదితరులు అంబేద్కర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జంగిలి రాజశేఖర్, కార్యదర్శి ప్రశాంత్ లు మాట్లాడుతూ... సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ, అనే మహత్తర విలువలను రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చూపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కోశాధికారి జంగిలి ప్రభుదాస్, గ్రామ సర్పంచ్ బింగి గీతా రాములయ్య, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు విఘ్నేష్, దాసు, రవి, నీట్టు నరసింహ, జంగిలి లింగం, జంగిలి మహేందర్, లింగం, నరసింహ, యువ నాయకులు జంగిలి శివకుమార్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి లేఖ**



అమరావతి ఏప్రిల్ 15 (నగ్ర నిజాం న్యూస్)తీవ్రమైన ఎండల నేపథ్యంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు చిన్నపిల్లలు, వృద్ధులు మరియు సాధారణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు (పరీక్షలు మినహా) తాత్కాలికంగా సెలవులు ప్రకటించాలనే డిమాండ్‌ను ఆయన వ్యక్తం చేశారు.అలాగే, ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు తప్పనిసరి పరిస్థితులు తప్ప బయటికి రాకుండా ఉండడం, పగటి వేళల్లో ప్రయాణాలు తగ్గించడం, తగినంత నీరు మరియు ద్రవ పదార్థాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ఎండల తీవ్రత కారణంగా రోడ్లపై ప్రయాణాలు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన కోరారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సంక్షేమం కోసం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తీవ్ర ఆరోపణలు బర్తరఫ్ చేయాలని యాదవ జేపీసీ డిమాండ్




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నగర నిజం ప్రతినిధి):సిద్దిపేట పట్టణంలోని రంగధంపల్లి గ్రామ భూమి వివాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. మంత్రి తన అధికార దుర్వినియోగంతో రైతుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని యాదవ సంఘాల జేఏసీ నేతలు ఆరోపిస్తూ, వెంటనే మంత్రివర్గం నుండి ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.జేఏసీ వివరాల ప్రకారం, 1960లో రాగం మల్లయ్య సర్వే నంబర్లు 974, 975, 978, 979, 988, 1005, 1006లో కలిపి 42 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని ఆయన కుటుంబ సభ్యులు దాదాపు 60 సంవత్సరాలుగా సాగు చేస్తూ వస్తున్నారు. 1985లో ఈ భూమి రాగం ఎల్లయ్యకు బదిలీ కాగా, ఆయన మరణానంతరం కుమారులు రాగం రాజయ్య, రాగం రఘు, రాగం మోహన్ సమానంగా పంచుకుని వ్యవసాయం కొనసాగించారు. రైతు బంధు వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా పొందుతూ, వరి, మొక్కజొన్న సాగు, పాడి పరిశ్రమ నిర్వహణ చేస్తున్నారు.అయితే ఈ భూమిపై కన్నేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, పాత కుటుంబ విభేదాలను ఉపయోగించుకుని కొందరితో తప్పుడు ఫిర్యాదులు చేయించారని జేఏసీ ఆరోపించింది. జిల్లా కలెక్టర్ చట్టబద్ధమైన పంచనామా లేకుండానే తన అధికార పరిధిని మించి కుటుంబ ఆస్తులపై పంపకాలు జరిపారని విమర్శించారు. 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసలు రైతులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.ఇంకా, కోర్టులో ఉన్న పార్టిషన్ సూట్‌ను వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తీసుకువచ్చి, అనంతరం అధికార ప్రభావంతో కలెక్టర్ ద్వారా భూమి పంపకం జరిపించి, ఆ భూమిని మంత్రి సోదరుని కుమారుడు పొన్నం అనూప్ కుమార్ పేరపై కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వెంటనే బర్తరఫ్ చేయడంతో పాటు, సహకరించిన అధికారులను సస్పెండ్ చేయాలని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు రాగం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఏదైనా అనర్థం జరిగితే మంత్రి మరియు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాగం మోహన్ యాదవ్, రాగం సుజాత యాదవ్, రాగం రాధ యాదవ్ తదితరులు కూడా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.యాదవ జేఏసీ చైర్మన్ దాసరి అజయ్ యాదవ్, వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి భీనవేణి మల్లేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల మధు యాదవ్, లీగల్ సెల్ నాయకులు అడ్వకేట్ అరుణ్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం బీసీ విద్యార్థి సంఘాల నాయకులు కొమ్మునుబోయిన సైదులు యాదవ్, నూకల మధు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 16వ వార్డులో కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో సహకారంతో అరైవ్ అండ్ అలైవ్" అవగాహన కార్యక్రమం




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 15 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 90 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్ 16వ వార్డులో కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణ మహిళా ఎస్ఐ పుష్పాలతా రెడ్డి సహకారంతో వార్డు ప్రజలకు "అరైవ్ అండ్ అలైవ్" అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజలకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు పట్టణ మహిళ ఎస్ఐ పుష్పలత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారా అశోక్,ఎం. నర్సిములు, రాజు, ఖయ్యూం, రియాజ్, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో భారత జెండాను ఎగరవేసిన యువ క్రీడాకారుడు మోహిజ్‌కు అక్షర పాఠశాల యాజమాన్యం ఘన సన్మానం, ఆర్థిక సహాయం.



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 15 :వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన ప్రతిభావంతుడైన యువ క్రీడాకారుడు మోహిజ్ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటి, భారతదేశానికి గర్వకారణంగా నిలిచాడు.నేపాల్ దేశ రాజధాని ఖాట్మండు నగరంలో ఏప్రిల్ 7 నుండి 9 వరకు నిర్వహించిన అంతర్జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన మోహిజ్, అద్భుత ప్రతిభ కనబరచి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించి గోల్డ్ మెడల్ సాధించాడు.మొత్తం ఐదు మ్యాచ్‌లలో భారత జట్టు విజయం సాధించడం గర్వకారణం.ఈ విజయోత్సాహంలో భాగంగా, తాండూర్ పట్టణంలోని అక్షర కాన్సెప్ట్ పాఠశాల ఆధ్వర్యంలో మోహిజ్‌కు పాఠశాల యాజమాన్యం అతనికి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించడమే కాకుండా, ఆర్థిక ప్రోత్సాహాన్ని కూడా అందించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మోహన కృష్ణ గౌడ్ మాట్లాడుతూ"మోహిజ్ సాధించిన విజయం కేవలం అతని వ్యక్తిగత విజయమే కాదు, తాండూర్ పట్టణం, మన రాష్ట్రానికి, దేశానికే గర్వకారణం అని అన్నారు.కఠోర శ్రమ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని మోహిజ్ నిరూపించాడు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని, దేశానికి మరిన్ని పతకాలు అందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము" అని పేర్కొన్నారు.అదేవిధంగా పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ధైర్యం, సమయపాలన పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు సి.ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ కులకర్ణి, రవీందర్ రెడ్డి, ఎండీ యూనస్, శోభా రాణి,విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై హర్షధ్వానాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూమోహిజ్‌ను అభినందించారు.ఈ ఘన సన్మాన కార్యక్రమం తాండూర్ పట్టణంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఒక ప్రేరణాత్మక ఘట్టంగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధి సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర సమావేశం

### భవిషత్ కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘ చర్చ



హైద్రాబాద్ ఏప్రిల్ 15 (నగరనిజం న్యూస్) సికింద్రాబాద్ విశ్వకర్మ భవన్ లో వేదాస్ అసోసియేషన్ మరియు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకుని సంఘ భవిష్యత్తు కొరకు సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగింది. కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐక్య సంఘం ప్రతినిధులు (బాధ్యులు) మరియు వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాల కాల పరిమితి పూర్తి అయినది కావునా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కమిటీని ఎన్నికల ద్వారా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని తెలియచేస్తూ ఇటివలే ఐక్య సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి అప్రజాస్వామికంగా ఎంపిక చేసుకున్న కార్యవర్గ సభ్యుల కమిటీ చెల్లదని తీర్మానం చేయడం జరిగింది. త్వరలోనే ఐక్య సంఘం అన్ని జిల్లాల ప్రతినిధులతో చర్చించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకునేందుకు తేదీలను నిర్ణయం చేయాలని తీర్మానించడం జరిగింది. వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగాజి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వేదాస్ ఆధ్వర్యంలో ఏర్పడిన సంఘం ఐక్య సంఘం అని త్వరలో అన్ని జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని అందరి సూచనల మేరకు ఎలక్షన్లకు వెళ్లి జాతికి సేవ చేయడానికి నూతన నాయకత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు. కుందారం గణేశా చారి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంఘాలు కలిసి ఏకతాటిపై వచ్చి ఒకే సంఘం గా ఎన్నికలు జరగాలి అది ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరగాలి ఐక్య సంఘం కి ఏ విధంగా ఎన్నికలు జరిగినయో అదేవిధంగా రాష్ట్రంలో ఒకే అధ్యక్షుని ఎన్నుకోవాలి. ఇదె వేదాస్ ముందుకు రావాలి. 1,15,000ఓట్లతో ఏర్పడిన ఐక్య సంఘం. ఈ సంఘాలన్నీ ఒకే తాటిపై వచ్చి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ఎలక్షన్ కు వెళ్లాలని యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించాలి అని అని కుందారం గణేష్ చారి తెలియజేశారు. కౌలే జగన్నాథం మాట్లాడుతు ఎర్రోజు బిక్షపతి వసూళ్ల సంఘంగా ఐక్య సంఘాన్ని మార్చారు అని సంఘాన్ని పదవులను ఆశా చూపి పైసలు కు అమ్ముకునే వ్యక్తిత్వం బిక్షపతి గారిదని ఇలాంటి వ్యక్తిని సంఘం నుంచ బర్తరఫ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియచేశారు. వేదాస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగాచారి గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షా 12 వేల ఓట్లతో ఎన్నికైన ఐక్య సంఘం అని ఇది కుల సంఘాల్లో ఒక చరిత్ర అని ఇప్పుడు శ్రీ బిక్షపతి గారు కొద్ది మంది సభ్యులతో కలిసి ఐక్య సంఘం రాష్ట్ర కార్యవర్గ కమిటీని ఎంపిక చేసుకున్నం అని ప్రకటించడం జరిగింది. అయితే ఐక్య సంఘం నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల జరిగి ఎన్నికైన కమిటీలు మాత్రమే అర్హులు కావునా శ్రీ బిక్షపతి గారు ఎంపిక చేసుకున్న కమిటీ అది వారి వ్యక్తిగత అంశం లేదా వారి కూటమిగా భావించాలి అని తెలియచేశారు. ఐక్య సంఘానికి త్వరలోనే అందరి సహకారంతో వేదాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించుకుని నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకుందాం అని తెలియజేశారు. వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సాయిలు చారి గారు మాట్లాడుతూ ఐక్య సంఘం ఎన్నికలు నిర్వహించి ఎన్నికల ద్వారా అధ్యక్షులు ఎన్నుకోవాలని అందుకు వేదాస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అందరూ ఐక్య సంఘానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలియజేశారు. జైన్ కుమార్ గారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి సంఘానికి ఏమి చేశారని శ్రీ బిక్షపతి గారు మళ్లీ అధ్యక్షునిగా కొనసాగాలి అనుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదని బిక్షపతి వెంటనే తప్పుకుని యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. ముత్తోజు మధుచారి మాట్లాడుతూ సంఘాన్ని అధోగతి పాలు చేసిన బిక్షపతి గారిని తక్షణమే భర్తరఫ్ చేయాలని, వారు ఎంపిక చేసుకున్న కమిటీ వారి వ్యక్తిగత అంశం అని ఐక్య సంఘానికి సంబంధం లేని అంశం తెలియచేశారు. అనంతోజు బ్రహ్మాచారి మాట్లాడుతూ వేదాస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సంఘ బైలా ప్రకారం వెళ్లాలని ప్రజాస్వామ్య బద్ధంగా ఎలక్షన్ల లో నిలబడి ఎవరైనా సరే పోటీ చేసి గెలవాలని విశ్వకర్మ జాతీయలకు ప్రభుత్వ నుండి మనకు రావాల్సిన ప్రభుత్వ పథకాలను విశ్వకర్మలకు అందజేసే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఐదు సంవత్సరాల క్రితం ప్రశాంత వాతావరణంలో ఐక్య సంఘం ఎన్నికలు జరిగాయి. శ్రీ బిక్షపతి గారు సంఘానికి మరియు విశ్వకర్మ కుల బంధువులకు ఎలాంటి న్యాయం చేయలేదు. వలబోజు నరసింహాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో ఎదగాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమయంలో ఐక్య సంఘం నాయకులు పది జిల్లాల అధ్యక్షులు మంచిర్యాల బ్రహ్మం కరీంనగర్, అశోక్ చారి సంగారెడ్డి, కమ్మరి మహేష్, శ్రీపాద నరేష్, మూడు చింతలపల్లి బాలకృష్ణ రాచపల్లి శ్రీధర్, మునిగంటి బ్రహ్మాచారి, తాటికొండ శ్రీనివాస్, యాదాద్రి కృపాచారి, మెదక్ బిక్షపతి, కృపాకర్ చారి, జనగాం జిల్లా నుండి సాంబచారి, శ్రీధర్ సిద్దిపేట,10 జిల్లాల అధ్యక్షులు కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను జాతిపిత అని ప్రభుత్వం గెజిట్ లో +చా తీయాలని అందరు కలిసి ముక్తకంఠంతో జాతిపితగా జయశంకర్ సార్ అని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఐక్య సంఘం నాయకులు మరియు వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ కలిసి ఈ సమావేశాల్లోనే విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ ఐక్య సంఘం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందిది.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను తక్షణమే తీర్చాలి

**ప్రభుత్వ భూములు కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కుట్ర**

**పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించాలి**

**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నరసింహ రెడ్డి**

**పోల్కంపల్లిలో రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు**

**27 మందితో రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**






ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 ( నగరనిజం ) : రైతుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, పి.జంగారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రైతు సంఘం 3వ జిల్లా మహాసభలు ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, పి.జంగారెడ్డి లు మాట్లాడుతూ... రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో 60 శాతం మందికి వ్యవసాయం ద్వారా ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీలు పెంచి రైతులకు ఆధునిక వ్యవసాయంపై తగిన అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టి పారిశ్రామిక రంగానికి దారదర్తం చేస్తున్నారు. పారిశ్రామిక రంగం మీద ఉన్న ప్రేమ వ్యవసాయ రంగంపై ఎందుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ తీసుకొచ్చిన 3 నల్ల చట్టాలను పోరాటం ద్వారా రైతులు వెనక్కి కొట్టారని అలాంటి తరహా పోరాటాలు భవిష్యత్తులో ముందుకు వస్తాయని హెచ్చరించారు. పార్లమెంట్లో 300 మంది ఎంపీలు కోటీశ్వరులు ఉండడం వల్ల రైతు అనుకూల చట్టాలు తీసుకురావడం గాని పేదలకు అనుకూలమైన నిర్ణయాలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ధరణిలో ఉన్న సమస్యలు పరిష్కరించడం కోసం ఆర్భాటంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదన్నారు. ఇరాన్ పై అమెరికా చేస్తున్న యుద్ధం తక్షణమే ఆపాలన్నారు. ట్రంప్ తీసుకునే యుద్ధ నిర్ణయాలు ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్న మోడీ మాత్రం మౌనం వీడాలన్నారు. యుద్ధాల వల్ల దేశంలో అన్ని వస్తువులపై ధరలు విపరీతంగా పెరిగాయని తద్వారా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మోడీ ప్రభుత్వం ఆదోని,అంబానీ ఆస్తులు 1558 శాతం, రిలయన్స్ 528 శాతం ఆస్తులు పెరిగాయని తెలిపారు. ఢిల్లీ రైతాంగ పోరాటం ఆదర్శం తీసుకొని దేశంలోని రైతులు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా పాలమూరు ఎత్తిపోతల పథకం రంగారెడ్డి జిల్లాలోని లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలని డైమండ్ చేశారు. ఆరుట్లలో 10 టిఎంసిల రిజర్వాయర్ కట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. అనేక సంస్థలలో కోట్లలో అవినీతి బయటపడుతున్న పాలకులు మాత్రం చోద్యం చూస్తున్నరాని అన్నారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని 27 మందితో ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా కాడిగళ్ల భాస్కర్, కార్యదర్శిగా రామచందర్, కోశాధికారిగా విక్రమ్, సహాయ కార్యదర్శులుగా ముసలయ్య,, భాస్కర్ రెడ్డి, బుగ్గరాములు, జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, తావు నాయక్, రావుల జంగయ్య జిల్లా కమిటీ సభ్యులుగా అశోక్, వెంకటేష్, ఐలయ్య, బాలరాజ్, యాదయ్య, ఆంజనేయులు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, రమేష్, శేఖర్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మృతి



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 15,సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, మాజీ ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మృతి చెందారు.జావేద్ మృతి పట్ల ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు 3 టౌన్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, స్నేహశీలి, నిగర్వి స్వభావం గల వ్యక్తిగా అందరి అభిమానాన్ని సంపాదించుకున్న జావెద్ మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. జావెద్ కుటుంబ సభ్యులకు తిలక్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# జాతీయ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా మేక లలిత యాదవ్ నియామకం



హైదరాబాద్, ఏప్రిల్ 15 (నగర నిజం):జవహర్ నగర్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్‌ను జాతీయ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా నియమించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ వర్గాల బలోపేతం, వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగించాలని లలిత యాదవ్‌కు సూచించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి మేక లలిత యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం గా.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం**

**కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన**

**కల్లూరు మండలం నారాయణపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం: (నగర నిజం బ్యూరో)ఏప్రిల్ –15గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కట్కాపూర్‌లో యువకుడి మృతి ఘటన... కేసు నమోదు



**రాయికల్ ఏప్రిల్ 15 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన కానుగంటి నాగరాజు (27) , తండ్రి మల్లయ్య, గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలుమార్లు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో మానసికంగా నిరాశకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 14 వ తేదీ రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో ఇంటి పైకప్పు నుంచి కింద పడడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.మృతుడి తల్లి కానుగంటి గంగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రాయికల్ ఏఎస్ఐ సైఫుద్దీన్ తెలిపారు.**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నూతన కమిటీ అధ్యక్షునిగా ఆర్ దయాకర్..**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ , 15,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ కలిసి స్థానిక పోచమ్మ ఆలయం వద్ద కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించ కోవడానికి కమిటీ అధ్యక్షులు, మెంబర్లు ఉండాలని నిర్ణయానికి వచ్చి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్ ని కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లబ్ధిదారులు అన్నారు. ముఖ్యంగా ఇప్పుడున్న సమస్యలు పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్, లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి దయాకర్ కృషి చేస్తాడని మాకు ఆ నమ్మకం ఉందని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి సమస్యలను కమిటీ పరిష్కరిస్తుందని అన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు లబ్ధిదారులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా పారిశు ద్ధ్యం, స్ట్రీట్ లైట్, లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వివరిస్తామని తెలిపారు. కమిటీ లో ఖాలేద్, సాయిరాం, బిక్షపతి, ప్రవీణ్, శివకుమార్, శ్యామ్, రాజశేఖర్, రాజు, నూరోద్దీన్, నాగుల శివ మెంబర్ లుగా నియమించుకోవడం జరిగిందని అన్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలి

**బోడకొండ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బద్రీనాథ్ గుప్తా**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 ( నగరనిజం ) : విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలని బోడకొండ మాజీ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా అన్నారు. మంచాల మండలం బోడకొండ గ్రామానికి చెందిన జాటోత్ శ్రీను కుమారుడు జీవన్ కుమార్ ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా ఆ విద్యార్థిని శాలువాతో సన్మానించి, అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమాజంలో పురోగతి సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతుగా సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. మారుమల గ్రామానికి చెందిన జీవన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచడం చాల చాలా సంతోషించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందర్, ఉపసర్పంచ్ రవినాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు రమేష్, జహావర్, తావునాయక్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే వ్యాఖ్యలకు సత్తు వెంకటరమణారెడ్డి కౌంటర్**

**హ్యాట్రిక్ ఎమ్మెల్యే పై అసభ్య పదజాలంతో ఆరోపణలు తగదు**

**పట్నం అభివృద్ధి అంతా బీఆర్ఎస్ హయాంలోనే**

**పాత పనులకె కొత్తగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (నగరనిజం ) : స్థాయి మరిచి ఇష్టానుసారంగా బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేస్తే సహించేది లేదని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, యాచారం మాజీ జడ్పిటిసి కర్నాటి రమేష్ గౌడ్ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు... గత మూడు పర్యాయాలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత 15 ఏళ్ల కాలంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని చెప్పారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరితపించారని ఆదిశగా కృషి చేశారని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే తన స్థాయిని మరిచి అసభ్య పదజాలంతో ప్రతిపక్ష నేతలను దూషించడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రొసీడింగ్స్ పూర్తయిన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ తామే అభివృద్ధి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, ఎమ్మెల్యే తానేదో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు భావిస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై, ఆయన తనయుడు ప్రశాంత్ రెడ్డిపై స్థాయి మరిచి విమర్శలు చేస్తే, అసభ్య పదజాలంతో దూషిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే తీరును ప్రజలు గమనిస్తున్నారని అందుకే మున్సిపల్ ఎన్నికల్లో సర్పంచ్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తన తీరు మార్చుకోవడం లేదని పరిస్థితులు ఇలాగే ఉంటే ప్రజలంతా తిరగబడే పరిస్థితిలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చీరాల రమేష్, జేర్కొని రాజు, బద్రీనాథ్ గుప్తా, మంద సురేష్, ఏనుగు భరత్ రెడ్డి, మడుపు శివసాయి, బొట్టు ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# మహంకాళి దేవాలయ ఆవరణలో తాపీ మేస్త్రి, సెంట్రింగ్ మేస్త్రిల ఎన్నికలు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 15,: గజ్వేల్ మండలం లోని తాపీ మేస్త్రి, సెంట్రింగ్ మేస్త్రి ల, అధ్యక్ష మరియు ఉపాధ్యక్షుల పదవులు గురువారం రోజున మహంకాళి దేవాలయ ఆవరణలో ఓటింగ్ ద్వారా ఎన్నికలు జరుపబడును దీనిని ప్రతి ఒక్క తాపీ మేస్త్రీలు,సెంట్రింగ్ మేస్త్రీలు గమనించి ఉదయం 9 గంటల వరకు హాజరు కావలెను తాపీ మేస్త్రి, సెంట్రింగ్ మేస్త్రి సంఘం అధ్యక్షులు

# అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివేసిన దుండగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.

**యాలాల పోలీస్ స్టేషన్లో ఎస్సై కి వినతి పత్రం అందించిన కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 15 :అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం రోజు యాలల పోలీస్ స్టేషన్లో ఎస్సై విట్టల్ రెడ్డికి కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లి మల్కయ్య మాట్లాడుతూ....వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫోటో తో పాటు దళిత నాయకుల ఫోటోలతో బ్యానర్ వేయించడం జరిగింది. ఈ యొక్క బ్యానర్ ని కొంతమంది వ్యక్తులు కక్షగట్టి బ్యానర్ ని చించేయడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి ఘటనలు జరగడం శోచనీయమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా దళిత నాయకుల యొక్క మనోభావాల దెబ్బతినే విధంగా ఈ దుర్ఘటన జరిగిందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే అంబేద్కర్ బ్యానర్ చించివేసిన దుండగలపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, యు. బుగ్గప్ప, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అయ్యగాల్ల భీమప్ప, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మహేందర్, నాయకులు బాలు, తుల్జప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్‌లో భైరీ శంకర్ పుట్టినరోజు వేడుకలు

**సిద్దిపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు**




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ , 15,(నగర నిజం): సిద్దిపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ పుట్టినరోజు వేడుకలు ప్రజ్ఞాపూర్ బిజెపి పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం ప్రజ్ఞాపూర్ బిజెపి నాయకులు బైరీ శంకర్ ని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్,4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీరామ్ కృష్ణ, సల్ల శ్రీనివాస్, కొల్పుల హనుమంతు, కదుల దేవేందర్, మంగళపల్లి సత్యనారాయణ, తలారి రాజు, ఎల్ల దగడు మధు, టోనీ యాదవ్, ఎల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం అందించిన నాటకమండలి సభ్యులు




(నగర నిజం ) రాయికోడ్ ఏప్రిల్.15,సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని పోచమ్మ దేవాలయం నిర్మాణానికి ఇటీవల జరిగిన వీరభద్రేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా ప్రదర్శించిన పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకంలోని పాత్రదారులకు కట్నకానుకల ద్వారా వచ్చిన 60,000/-(అరవై వేలు)రూపాయలను నాటక పాత్రధారులందరూ కూర్చుని మాట్లాడుకొని ఒకమంచి కార్యంకు ఇవ్వాలని తలచి బుధవారం గ్రామపెద్దల సమక్షంలో పోచమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు అలాగే ఆలయ నిర్మాణానికి తగిన సహాయసహకారాలు అందించడం జరుగుతుందని నాటకమండలి సభ్యులు తెలిపారు. మంచి ఆలోచనతో దైవకార్యంకు ఆర్థిక సహాయం చేసినందుకు పోచమ్మ దేవాలయ నిర్మాణ కమిటీ మరియు గ్రామ పెద్దలు,ప్రజలు నాటక పాత్రధారులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.

# రాయికల్ తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



రాయికల్ ఏప్రిల్ 15 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ తాసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ బిఎస్ లతా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న పనితీరు, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. ప్రజలకు సేవలు సమయానికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్యాలయ వ్యవహారాల్లో పారదర్శకత పాటించాలని తెలిపారు.

# ఒలంపీయడ్ పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

### హర్షం వ్యక్తం చేసిన స్కూల్ యజమాన్యం




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 15:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోనిశ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఒలంపీయాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 46 ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు.ఈ విషయాన్ని స్కూల్ యజమాన్యం బుధవారం ఓప్రకటనలో తెలిపారు. 2025-26ఫౌండేషన్ నీట్ ఒలంపీయాడ్ పరీక్షలు నిర్వహిస్తారు. 12వ అభ్యాసోత్సవం వార్షికోత్సవాల్లో భాగంగా 639కిపై పాఠశాలలు పాల్గొనగా 8 లెవల్స్లో తాండూరు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 3వ తరగతి నుంచి 8వ తరగతులకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 46 ర్యాంకులు సాధించి సత్తా చాటారు.మంగళవారం భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ చీఫ్ సెక్రటరీ ఐవైఆర్ క్రిష్ణారావు ఐఏస్, ఆంధ్రప్రదేశ్ డీజీపీ డా.కె.అరవింద రావు ఐపీఏస్, కిమ్స్ సన్షైన్ ఆసుపత్రి ఎండి డా. ఎవీ గురవారెడ్డి,పీ. సూర్య ప్రకాష్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు పొందారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పట్లోళ్ల సర్వోత్తమ్ రెడ్డి, డైరెక్టర్ ద్యావరి జయవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.స్కూల్ విద్యార్థులకు పోటీతత్వంతో పాటు నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల్లో రాణించేందుకు పునాదులు వేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరిచి విజయాలను సాధించుకునేలా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎన్. రమేష్, సీనీయర్ ఉపాధ్యాయులు పి.చంద్రశేఖర్ రెడ్డి, ఎ.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శంషాబాద్లో ట్రాఫిక్ నేరాలకు పాల్పడ్డ వారికి న్యాయస్థానం శిక్ష

**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురు వాహనదారులు**

**ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడుపుతూ పట్టుపడ్డ మరికొందరు**

**నిందితులకు జైలు శిక్షతో పాటు భారీగా జరిమానా విధించిన రాజేంద్రనగర్ ఉప్పర పల్లి కోర్టు**

**మీడియాకు వివరాలు వెల్లడించిన శంషాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో ట్రాఫిక్ నేరాలకు పాల్పడ్డ పలువురికి రాజేంద్రనగర్ కోర్టు శిక్షలు విధించింది. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారితో పాటు ట్రాఫిక్ రూల్స్ ను బ్రేక్ చేసిన నిందితులకు జైలు శిక్షతోపాటు భారీగా జరిమానాలు విధించింది రాజేంద్రనగర్ లోని ఉప్పరపల్లి కోర్టు. ఈ మేరకు బుధవారం సాయంత్రం మీడియాకు వివరాలు వెల్లడించారు శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్. ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... శంషాబాద్ పరిధిలో ట్రాఫిక్ నేరాలను ఉల్లంఘించిన వారితో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురిని శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం నాడు రాజేంద్రనగర్ లోని ఉప్పరపల్లి కోర్టులో హాజరు పరిచారు. బుధవారంనాడు రాజేంద్రనగర్ కోర్టులో నిందితులను హాజరు పరచగా దాదాపు 32 కేసులు పరిష్కరించబడినట్లు సీఐ ప్రమోద్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురిని ఉప్పరపల్లిలోని 10వ స్పెషల్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి కే వేణుగోపాల్ రెడ్డి రాకేష్ కుమార్ అనే నిందితుడికి ఒకరోజు సాధారణ జైలు శిక్షతోపాటు 2500 రూపాయల జరిమానా విధించినట్లు సీఐ ప్రమోద్ కుమార్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా సునీల్ కుమార్ అనే మరో నిందితుడికి సైతం ఒకరోజు సాధారణ జైలు శిక్షతోపాటు 2500 రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నర్సింహులు అనే వ్యక్తికి ఒకరోజు సామాజిక సేవ శిక్షతోపాటు 2500 రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు. అయితే మద్యం చేపించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 12 మందికి 28,500 రూపాయల మేర న్యాయమూర్తి వేణుగోపాల్ రెడ్డి జరిమానా విధించినట్లు చెప్పారు. మరోవైపు లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ఆరుగురికి 9000 రూపాయల జరిమానా విధించడం జరిగిందన్నారు. కాగా వాహనం నడుపుతూ పట్టుబడ్డ ఓ మైనర్ కు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సిఐ ప్రమోద్ కుమార్ ప్రకటించారు. ఇదిలా ఉండగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపిన 10 మంది నిందితులకు 11500 రూపాయల మేర న్యాయమూర్తి వేణుగోపాల్ రెడ్డి జరిమానా విధించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ ప్రమోద్ కుమార్.... ట్రాఫిక్ నేరాలను ఉల్లంఘించినా, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడే వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఖచ్చితంగా జైలుకు వెళ్లక తప్పదని సీఐ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.




# ఉత్తమ ఫలితాలతో మరోసారి అగ్రస్థానంలో ఐఐటీ రామయ్య ఇష్టా విద్యార్థులు






మెదక్ బ్యూరో : నగర నిజం : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో ఇష్ట జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ మార్గదర్శకత్వం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ హాజరై, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం, తల్లిదండ్రులు విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.సాయి వెంకట్ 991 మార్కులు, మురళీ కిరణ్ 989 మార్కులు, పూజిత, బి.అనన్య, బి.నక్షత్ర 989, జె.విశ్వనాథ్ గౌడ్ 988 మార్కులతో మెరిశారు. అదే విధంగా 950 పై మార్కులతో 42 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగంలో కె.వైష్ణవి 990 మార్కులు సల్సబీల్ ఫాతిమా 985, అదీబా ఖాతూన్ 979 మార్కులు సాధించారు. 950 పై మార్కులతో ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో ఫుర్కాన్ ఉర్ రహ్మాన్ 946 మార్కులతో, ఎంఈసీ విభాగంలో జె.నందిని యాదవ్ 969 మార్కులతో అగ్రస్థానాలలో నిలువుగా, 900 పై మార్కులతో ముగ్గురు విద్యార్థులు నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో డి.వైభవి, వి.వైష్ణవి, సోఫియా తస్కీన్ తలా 467 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వి.అనన్య, ఎం.డి.మజీద్ 465 మార్కులు సాధించగా, 450పై మార్కులు 36 విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎం.అనుశ్రీ 436, వై.జోష్నా 432, ఎస్.అఖిల 431 మార్కులు సాధించారు. అదేవిధంగా 420 పై మార్కులను ఐదుగురు విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమ వర్షిణి 473 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. సిబిన్ సంతోష్ 465 మార్కులతో ప్రతిభ చూపగా,451 మార్కులతో సి అనన్య నిలిచారు,460 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఎంఈసీ విభాగంలో టి.భవిష్య 491 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు, సాత్విక 485, అమూల్య 483 మార్కులను సాధించారు. 455 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఇదిలా ఉండగా, ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్-1లో ఈ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు అర్హత సాధించడం ప్రత్యేకంగా చెప్పుకోదగిన విషయం. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వినోద్ కుమార్, కార్తీక్ కోట, ప్రిన్సిపల్ డాక్టర్ డి.రవి కిరణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం తో పాటు కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైతాపూర్ లోనే విధులు నిర్వహించాలి విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



రాయికల్ ఏప్రిల్ 15 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తలారి నాగమణి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం సమావేశం నిర్వహించారు. డిప్యూటేషన్ వెళ్ళవద్దని సర్పంచ్, ఉపసర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కోరారు.అంకిత భావంతో పని చేస్తున్న మీరందరు ఇక్కడే విధులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు భరోసా కల్పించారు.పాఠశాల సక్రమంగా నడిచేందుకు అందరం సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో రాఘవులు, ఎస్ఐ సుధీర్ రావు, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్,తలారి రాజేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సిద్ధాంతి వద్ద అగ్నికి ఆహుతి అయిన కారు

**హైదరాబాద్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వైపు వెళ్తుండగా ప్రమాదం**

**మంటలను గమనించి ప్రయాణికులు కిందకు దిగిపోవడంతో తప్పిన పెను ప్రమాదం**

**స్థానికుల సాయంతో మంటలు ఆర్పి వేసిన పోలీసులు**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఓ కారు అగ్నికి ఆహుతి అయింది. మంటలను గమనించి ప్రయాణికులు కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు మంటలను ఆర్పి వేశారు. కలకలం రేపిన ఈ ఘటన సిద్ధాంతి చౌరస్తా వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.... హైదరాబాద్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వైపు వస్తున్న ఓ మారుతి కారులో ఉన్నట్లుండి మంటలు చెలరేగాయి. కారు ఇంజన్ లో నుండి మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో కారు మొత్తం వ్యాపించాయి. మరోవైపు మంటలను గమనించిన కారులోని డ్రైవర్ సహా ప్రయాణికులు కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు.... స్థానికుల సాయంతో మంటలు ఆర్పి వేశారు. కానీ అప్పటికే కారు పూర్తిగా తగలబడిపోయింది. కారు ఇంజన్ లో నుండి మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఈ మేరకు ఆర్.జి.ఐ.ఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధు యాష్కీ గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఎల్ బి నగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): పీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ ఇంచార్జి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధు యాష్కీ గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా భావోద్వేగ వాతావరణంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మహేందర్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. అనసూయమ్మ జీవితంలో చూపిన విలువలు, సేవా భావం, కుటుంబానికి అందించిన ప్రేరణను గుర్తు చేసుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# పీర్జాదిగూడలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా కేటీఆర్

**కోతల రాయుడు మాటలు పట్టించుకోమ్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలనుఖండించిన తుంగతుర్తి రవి**

**కేటీఆర్ గురువింజనీతులు మానుకోవాలి..**

**ప్రజా సమస్యలు పట్టించుకోని మీకు.. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు..**



మేడిపల్లి,ఎప్రిల్15(నగరనిజం)పీర్జాదిగూడలో జరిగిన బిఆర్ఎస్ సభలో కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన,కాంగ్రెస్ సర్కార్ పై చేసిన విమర్శలను, అనుచిత వ్యాఖ్యలను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తీవ్రంగా ఖండించారు.పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారని,అవినీతి, అక్రమాలురాజ్యమేలాయని,కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అంతులేని అవినీతి జరిగిందని అన్నారు.తన మచ్చ తాను చూసుకోకుండా గురువింద గింజ మాదిరిగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరమని, కెసిఆర్ గెలిస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించి అధికారం రాగానే గద్దెనెక్కిన కేసీఆర్ అడుగడుగునా తెలంగాణ ప్రజలను మోసం చేసి తమ పబ్బం గడుపుకున్నారని అన్నారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేయడంతోనే, తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ కు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కేటీఆర్ కు బుద్ధి రావడం లేదని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పేరుతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా చేసిన కె టి ఆర్ ను ప్రజాక్షేత్రంలో ఎండ కడతామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంతో మంది నిరుపేదల సొంతింటి కలను సహకారం చేశారని, అధికారం కోల్పోయిన బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గడచిన 30 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డుల పునరుద్ధరణనిరుపేదలకుసన్నబియ్యంవంటి,పథకాలనువిజయవంతంగా అమలు చేస్తుందని,ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా బి ఆర్ ఎస్ నేతల అక్రమ సామ్రాజ్యాలను నేలమట్టం చేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కాపాడుతుందని, కబ్జా కోరల కబంధహస్తాలలో చిక్కుకున్న వందలాది చెరువులను హైడ్రా కాపాడిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకోవాలని, పీర్జాదిగూడలో ఎంతో ఆడంబరంగా ఎస్ ఎన్ డి పి పనులకు శంకుస్థాపన చేసిన కేటీఆర్ ఆ పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని విమర్శించారు. 8 ఏళ్లు గడుస్తున్న కేంద్రాన్ని ఒప్పించలేక ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు అర్ధాంతరంగా ఆపి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మీరు ఉప్పల్ నారపల్లి ఎలివేటర్ కారిడార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.పీర్జాదిగూడ –కాచవోని సింగారం వరకు రోడ్డు పనులు ప్రారంభించి వదిలేస్తే, ప్రజల అవస్థలను చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం అతి కొద్ది సమయంలో ఆ రోడ్డు పనులను శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసింది.గడచిన 30 నెలల్లోపీర్జాదిగూడలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మీరు సిద్ధమా? అని తుంగతుర్తి రవి సవాలు విసిరారు.

# ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం చైతన్యపురిలో 9వ రోజు ఫాగ్గింగ్ కొనసాగింపు







ఎల్‌బి నగర్, ఏప్రిల్ 15 (నగర నిజం): చైతన్యపురి డివిజన్‌లో దోమల నివారణ చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనలతో బిఆర్ఎస్ నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేకంగా ఫాగ్గింగ్ కార్యక్రమాలను చేపడుతున్నారు. 9వ రోజు కార్యక్రమంలో భాగంగా, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి స్వంత నిధులతో ద్వారకాపురం, విద్యుత్ నగర్ కాలనీలలో విస్తృతంగా ఫాగ్గింగ్ నిర్వహించారు. కాలనీల్లో పెరుగుతున్న దోమల సమస్యను తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలంధర్, పులి కిరణ్, నరేష్, శ్రీధర్, చింటు, రాజు, సాయి తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి, ఎల్లమ్మ గుడి తృతీయ వార్షికోత్సవం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 15 ,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు ఎల్లమ్మ గుడి ఆలయ నిర్మాత శ్రీరామ్ రాజు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఈరోజు అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమాలు హోమం, కళ్యాణం, అగ్నిగుండాలు, ఎల్లమ్మ పటాలు ఓగ్గు కళాకారుల చేత పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజు స్వామి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చినటువంటి భక్తులకు అనుకున్న కోరికలు నెరవేరుతాయని కుటుంబంలో ఏ సమస్య వచ్చినా ఇక్కడ మొక్కు చెల్లించుకుంటే వెంటనే వాటి నుండి విముక్తి పొందుతారని అన్నారు. ప్రతి గురువారం, ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వచ్చి దర్శించుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఇక్కడికి విచ్చేసిన భక్తులకు రాజు స్వామి ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రాజు స్వామి , భార్య కృష్ణవేణి , కుమారుడు అనిరుద్ , తండ్రి యాదగిరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## మండల స్థాయి సమావేశానికి పిలుపు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్



వనపర్తి,మదనాపురం, 16 ఏప్రిల్ (నగర నిజం) : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మదనాపురం మండలంలో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వనపర్తి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ తెలిపారు. గురువారం ఉదయం 10.00 గంటలకు మండలంలోని రైతు వేదికలో ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలతో పాటు రాబోయే కొత్త పథకాలపై కూడా వివరాలు అందించనున్నారు.మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రైతు సంఘాలు, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు.ప్రజలకు సంబంధించిన సమస్యలు, వినతులు ఉన్న వారు ఈ సమావేశంలో నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి



లాలాపేట, 15 ఏప్రిల్ (నగర నిజం) : శాంతినగర్ చౌరస్తాలో ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ అసోసియేషన్ నాయకుడు కుమార్ షాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్, బిఆర్ఎస్ యువజన నాయకుడు రామేశ్వర్, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ మేయర్ బండ కార్తీకచంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.